14-05-2024 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలు - ఆత్మాభిమానులుగా అవ్వండి, నేను ఆత్మను శరీరాన్ని కాను, ఇది మొదటి పాఠము, ఈ పాఠాన్నే అందరిచేతా మంచి రీతిలో చదివించండి"

ప్రశ్న:- జ్ఞానాన్ని వినిపించేటువంటి విధానము ఏమిటి? ఏ విధి ద్వారా జ్ఞానాన్ని వినిపించాలి?

జవాబు:- జ్ఞానము యొక్క విషయాలను చాలా సంతోషముగా వినిపించండి, అంతేకానీ తప్పదు కదా అన్నట్లుగా కాదు. మీరు పరస్పరం కూర్చొని జ్ఞాన చర్చను చేసుకోండి, జ్ఞానము యొక్క మనన చింతన చేయండి, ఆ తర్వాత ఎవరికైనా వినిపించండి. స్వయాన్ని ఆత్మగా భావిస్తూ ఆత్మకు వినిపించినట్లయితే వినేవారికి కూడా సంతోషము కలుగుతుంది.

ఓం శాంతి. తండ్రి అంటారు - ఆత్మాభిమానులుగా లేక దేహీ-అభిమానులుగా అయి కూర్చోండి ఎందుకంటే ఆత్మలోనే మంచి లేక చెడు సంస్కారాలు నిండుతాయి. అన్నింటి ప్రభావము ఆత్మపై పడుతుంది. ఆత్మనే పతితము అని అంటారు. పతిత ఆత్మ అని అన్నప్పుడు తప్పకుండా జీవాత్మయే అయి ఉంటుంది. ఆత్మ శరీరముతోపాటే ఉంటుంది. మొట్టమొదట చెప్పే విషయమేమిటంటే - ఆత్మగా అయి కూర్చోండి, స్వయాన్ని శరీరముగా కాకుండా ఆత్మగా భావించి కూర్చోండి. ఆత్మయే ఈ ఇంద్రియాలను నడిపిస్తుంది. ఘడియ-ఘడియ స్వయాన్ని ఆత్మగా భావించడం ద్వారా పరమాత్మ గుర్తుకొస్తారు. ఒకవేళ దేహము గుర్తొచ్చినట్లయితే దేహము యొక్క తండ్రి గుర్తుకొస్తారు, అందుకే తండ్రి అంటారు - ఆత్మాభిమానులుగా అవ్వండి. తండ్రి చదివిస్తున్నారు. ఇది మొదటి పాఠము. ఆత్మ అయిన మీరు అవినాశీ, శరీరము వినాశీ. 'నేను ఆత్మను' - ఈ మొదటి మాటను గుర్తు చేసుకోకపోతే కచ్చాగా (అపరిపక్వంగా) అయిపోతారు. నేను ఆత్మను, శరీరాన్ని కాను - ఈ మాటను ఈ సమయంలో తండ్రి చదివిస్తారు. ఇంతకుముందు ఎవ్వరూ చదివించేవారు కాదు. తండ్రి వచ్చిందే ఆత్మాభిమానులుగా చేసి జ్ఞానాన్ని ఇవ్వడానికి. మొట్టమొదటి జ్ఞానము ఏమి ఇస్తారంటే - ఓ ఆత్మా, నీవు పతితముగా ఉన్నావు, ఎందుకంటే ఇది ఉన్నదే పాత ప్రపంచము. ప్రదర్శినిలో కూడా పిల్లలైన మీరు అనేకులకు అర్థం చేయిస్తారు. ప్రశ్నోత్తరాలు జరుగుతాయి కావున ఎప్పుడైతే పగటిపూట మీకు విశ్రాంతి లభిస్తుందో, ఆ సమయంలో పరస్పరం కలుసుకోవాలి, ఎవరెవరు ఏమేమి ప్రశ్నలు అడిగారు, దానికి వారు ఏ విధంగా అర్థం చేయించారు, ఆ సమాచారాన్ని అడిగి తెలుసుకోవాలి, ఆ తర్వాత వారికి అర్థం చేయించాలి. మళ్ళీ ఆ విషయంలో అలా కాదు, ఇలా అర్థం చేయించాలి అని చెప్పాలి. అర్థం చేయించే యుక్తులు అందరివీ ఒకే విధంగా ఉండవు. ముఖ్యమైన విషయమేమిటంటే - స్వయాన్ని ఆత్మగా భావిస్తున్నారా లేక దేహముగానా? అందరికీ ఇద్దరు తండ్రులు కూడా తప్పకుండా ఉన్నారు. దేహధారులెవరైతే ఉన్నారో వారికి లౌకిక తండ్రి కూడా ఉన్నారు, అలాగే పారలౌకిక తండ్రి కూడా ఉన్నారు. హద్దులోని తండ్రి అయితే అందరికీ తప్పకుండా ఉంటారు. ఇక్కడ మీకు అనంతమైన తండ్రి లభించారు, వారు ఆత్మలమైన మనకు కూర్చొని అర్థం చేయిస్తారు. వారొక్కరే తండ్రి కూడా, టీచర్ కూడా, గురువు కూడా. ఇది పక్కా చెయ్యాలి. మీరు ఎప్పుడైనా ఎవరికైనా అర్థం చేయించేటప్పుడు, ఎవరెవరైతే మిమ్మల్ని ప్రశ్నలు అడుగుతారో, ఆ ప్రశ్నలను పట్టుకుని పరస్పరం కూర్చోవాలి, చురుకైనవారు ఎవరైతే ఉంటారో వారు కూడా కూర్చోవాలి, మీకు పగటిపూట సమయం దొరుకుతుంది. అలాగని భోజనం చేసాము కావున నిద్ర యొక్క నషా కలుగుతుంది అని కాదు. ఎవరైతే ఎక్కువ తింటారో, వారికి నిద్ర యొక్క బద్ధకం వస్తుంది. పగటివేళ క్లాస్ చేసుకోవాలి - ఫలానావారు ఈ విధంగా అడిగారు, మేము ఈ విధంగా జవాబు చెప్పాము అని. ప్రశ్నలైతే రకరకాలవి అడుగుతారు, వాటికి సరియైన జవాబులు కూడా ఇవ్వాలి. వారిని ఆకర్షణలోకి తీసుకువచ్చామా, వారు సంతృప్తి చెందారా అన్నది చూడాలి, లేదంటే మళ్ళీ సరిదిద్దుకోవాలి. చురుకైనవారు ఎవరైతే ఉంటారో వారు కూడా కూర్చోవాలి. అంతేకానీ భోజనం చేసాము కావున త్వరగా నిద్ర వచ్చేసింది అన్నట్లు ఉండకూడదు. దేవతలు భోజనం చాలా తక్కువగా తింటారు ఎందుకంటే వారికి సంతోషము ఉంటుంది కదా, అందుకే సంతోషం వంటి ఔషధం లేదు అని అంటారు. పిల్లలైన మీకు అపారమైన సంతోషం ఉండాలి. బ్రాహ్మణులుగా అవ్వడంలో ఎంతో సంతోషము ఉంటుంది. ఎప్పుడైతే తమకు సంతోషం లభిస్తుందో, అప్పుడే బ్రాహ్మణులుగా అవుతారు. దేవతలకు సంతోషం ఉంటుంది కదా, ఎందుకంటే వారి వద్ద ధనము, మహళ్ళు మొదలైనవన్నీ ఉన్నాయి. కావున వారి కొరకు సంతోషమే చాలు. సంతోషములో భోజనము కూడా చాలా తక్కువగా, సూక్ష్మంగా తింటారు. ఇది కూడా ఒక నియమము. ఎక్కువ తినేవారికి ఎక్కువ నిద్ర వస్తుంది. ఎవరికైతే నిద్ర యొక్క నషా ఉంటుందో, వారు ఎవ్వరికీ అర్థం చేయించలేరు కూడా, ఇక తప్పదు అన్నట్లుగా అర్థం చేయిస్తారు. ఈ జ్ఞానము

యొక్క విషయాలనైతే చాలా సంతోషంగా వినాలి మరియు వినిపించాలి. అర్థం చేయించడం కూడా సహజమవుతుంది.

ముఖ్యమైన విషయము - తండ్రి పరిచయాన్ని ఇవ్వడము. బ్రహ్మ గురించి అయితే ఎవ్వరికీ తెలియదు. ప్రజాపిత బ్రహ్మ ఉన్నారు మరియు లెక్కలేనంతమంది ప్రజలు ఉన్నారు. వీరు ప్రజాపిత బ్రహ్మ ఎలా అవుతారు అన్నదాని గురించి చాలా బాగా అర్థం చేయించాలి. తండ్రి అర్థం చేయించారు, వీరి అనేక జన్మల యొక్క అంతిమములోని అంతిమములో, వానప్రస్థావస్థలో నేను ప్రవేశిస్తాను. లేకపోతే రథం ఎక్కడి నుండి వస్తుంది. రథము అని శివబాబా విషయములోనే గాయనం చేయబడింది. రథములోకి ఎలా వస్తారు అన్న విషయంలోనే తికమకపడతారు. రథమైతే తప్పకుండా కావాలి. శ్రీకృష్ణుడైతే ఉండరు, కావున తప్పకుండా బ్రహ్మ ద్వారానే అర్థం చేయిస్తారు. పై నుండి అయితే వినిపించరు. బ్రహ్మ ఎక్కడి నుండి వచ్చారు? తండ్రి వినిపించారు - ఎవరైతే పూర్తి 84 జన్మలు తీసుకున్నారో, నేను వీరిలోకి ప్రవేశిస్తాను. ఇతనికి స్వయం తెలియదు, నేను వినిపిస్తాను. శ్రీకృష్ణుడికైతే రథము యొక్క అవసరమే లేదు. శ్రీకృష్ణుడు వినిపించారు అని అన్నట్లయితే భగీరథుడు మాయమైపోతారు. శ్రీకృష్ణుడిని భగీరథుడు అని అనరు. అతని మొదటి జన్మయే యువరాజు జన్మ. కావున పిల్లలు లోలోపల విచార సాగర మంథనం చేయాలి. ఏవైతే శాస్త్రాలలో వ్రాసారో, ఇవి ఆ విషయాలు కావు అనేతే పిల్లలకు తెలుసు. ఇకపోతే విచార సాగర మంథనం చేసి కలశాన్ని లక్ష్మికి ఇచ్చారు అన్న విషయము సరైనదే. ఆమె మళ్ళీ ఇతరులకు అమృతాన్ని త్రాగించారు, అప్పుడు స్వర్గ ద్వారాలు తెరుచుకున్నాయి. కానీ పరమపిత పరమాత్మకైతే విచార సాగర మంథనం చేయవలసిన అవసరమే లేదు. వారు బీజరూపుడు. వారిలో జ్ఞానము ఉంది. ఆ జ్ఞానము వారికే తెలుసు మరియు మీకు కూడా ఇంతకుముందు తెలుసు. ఇప్పుడు ఇది మంచి రీతిలో తప్పకుండా అర్థం చేయించాలి. అర్థం చేసుకోకుండా దేవతా పదవిని ఎలా పొందుతారు! తండ్రి, ఆత్మలను రిఫ్రెష్ చేయడం కోసం అర్థం చేయిస్తారు, మిగిలినవారెవ్వరికీ ఏమీ తెలియదు. తండ్రి వచ్చి అర్థం చేయిస్తారు - ఇప్పుడు మీ లంగరు భక్తి మార్గం నుండి ఎత్తివేయబడింది, ఇప్పుడు జ్ఞాన మార్గములోకి వెళ్ళింది. తండ్రి అంటారు - నేను మీకు ఏ జ్ఞానమునైతే ఇస్తానో అది కనుమరుగైపోతుంది.

ఒకరు నిరాకార తండ్రి, ఇంకొకరు సాకార తండ్రి. చాలా బాగా అర్థం చేయించడం జరుగుతుంది కానీ మాయ ఎటువంటిదంటే అది ఆకర్షించి మురికిలోకి తీసుకువెళ్ళిపోతుంది, ఇక పతితులుగా అయిపోతారు. తండ్రి అంటారు - పిల్లలూ, మీరు కామచితి పైకి ఎక్కి పూర్తిగా స్మశానవాటికలోకి వచ్చేశారు. మళ్ళీ ఇక్కడే తప్పకుండా పరిస్తాన్ (స్వర్గము) ఉంటుంది. అర్ధకల్పం పరిస్తాన్ నడుస్తుంది మరియు అర్ధకల్పం స్మశానవాటిక నడుస్తుంది. ఇప్పుడు అందరూ ఇక స్మశానగ్రస్థులుగా అవ్వనున్నారు. మెట్లవరుస చిత్రంపై కూడా బాగా అర్థం చేయించవచ్చు. ఇది ఉన్నదే పతిత రాజ్యము, దీని వినాశనం తప్పకుండా జరగనున్నది. ఈ భూమిపై ఇప్పుడు స్మశానం ఉంది, మళ్ళీ ఇదే భూమి మారిపోతుంది అనగా ఇనుపయుగము నుండి బంగారుయుగ ప్రపంచము వస్తుంది, ఆ తర్వాత రెండు కళలు తగ్గిపోతాయి. తత్వాల యొక్క కళ కూడా తగ్గిపోతూ ఉంటుంది, అందువలన ప్రకృతి వైపరీత్యాలను కలిగిస్తుంది. మీరు అందరికీ బాగా అర్థం చేయిస్తారు. ఒకవేళ అర్థం చేసుకోకపోతే గవ్వతుల్యముగా ఉన్నట్లే, ఏ విలువ ఉండదు. ఈ విలువను తండ్రే కూర్చొని అర్థం చేయిస్తారు. వజ్రతుల్యమైన జన్మ అని అంటూ ఉంటారు కూడా. మీకు కూడా ఇంతకుముందు తండ్రి గురించి తెలియదు, మీరు గవ్వతుల్యముగా ఉండేవారు. ఇప్పుడు తండ్రి వచ్చి వజ్రతుల్యముగా తయారుచేస్తారు. తండ్రి ద్వారానే వజ్రతుల్యమైన జన్మ లభిస్తుంది, మళ్ళీ గవ్వతుల్యముగా ఎందుకు అయిపోతారు? మీరు ఈశ్వరీయ సంతానము కదా. ఆత్మలు మరియు పరమాత్మ ఎంతోకాలం వేరుగా ఉన్నారు అని అంటూ ఉంటారు కూడా. ఎప్పుడైతే అక్కడ శాంతిధామంలో ఉంటారో, అప్పుడు ఆ మిలనంలో లాభమేమీ ఉండదు. అది కేవలం పవిత్రత మరియు శాంతి యొక్క స్థానము. ఇక్కడైతే మీరు జీవాత్మలుగా ఉంటారు మరియు పరమాత్మ అయిన తండ్రికి తమ శరీరము లేదు, వారు శరీరాన్ని ధారణ చేసి పిల్లలైన మిమ్మల్ని చదివిస్తారు. మీకు తండ్రి గురించి తెలుసు మరియు మీరు 'బాబా' అని అంటారు, అప్పుడు బాబా - 'ఓ పిల్లలూ' అని అంటారు. లౌకిక తండ్రి కూడా అంటారు కదా - ఓ పిల్లలూ రండి, మీకు టోలీ తినిపిస్తాను అని, అప్పుడు వెంటనే అందరూ పరుగెడతారు. ఈ తండ్రి కూడా అంటారు - పిల్లలూ రండి, మిమ్మల్ని వైకుంఠానికి యజమానులుగా తయారుచేస్తాను, అప్పుడు తప్పకుండా అందరూ పరుగెడతారు. పతితులైన మిమ్మల్ని పావనముగా తయారుచేసి పావన ప్రపంచపు విశ్వాధిపతులుగా తయారుచేయడానికి రండి అని వారిని పిలుస్తారు. ఇప్పుడు నిశ్చయముందంటే అంగీకరించాలి. పిలిచింది కూడా పిల్లలే. నేను రావడం కూడా పిల్లల కోసమే వస్తాను. మీరు పిలిచారు, ఇప్పుడు నేను వచ్చాను అని పిల్లలతోనే అంటాను. పతిత-పావనుడు అని కూడా తండ్రినే అంటారు కదా. గంగ మొదలైనవాటి నీటి ద్వారా మీరు పావనంగా అవ్వలేరు. అర్ధకల్పం మీరు తప్పుడు దారిలో నడిచారు. భగవంతుడిని వెతుకుతారు కానీ ఎవరికీ ఏమీ అర్థం కాదు. తండ్రి - ఓ

పిల్లలూ అని అంటారు. కావున పిల్లల నుండి కూడా అదే ఉల్లాసంతో - ఓ బాబా, అని వెలువడాలి. కానీ అంత ఉల్లాసంతో వెలువడడం లేదు. దీనిని దేహాభిమానము అని అంటారే కానీ దేహీ-అభిమానము అని అనరు. మీరు ఇప్పుడు తండ్రి సమ్ముఖంగా కూర్చున్నారు. అనంతమైన తండ్రిని స్మృతి చేయడం ద్వారా అనంతమైన రాజ్యాధికారం కూడా తప్పకుండా గుర్తుకొస్తుంది. ఇటువంటి తండ్రికి ఎంత ప్రేమగా రెస్పాన్స్ (బదులు) ఇవ్వాలి. తండ్రి మీరు పిలవడం వల్ల వచ్చారు. డ్రామానుసారంగా ఒక్క నిమిషం కూడా ముందూ వెనుకా అవ్వదు. ఓ గాడ్ ఫాదర్, దయ చూపించండి, ముక్తిని ప్రసాదించండి, మేమంతా రావణుని సంకెళ్ళలో ఉన్నాము, మీరు మాకు మార్గదర్శకునిగా అవ్వండి అని అందరూ పిలుస్తారు. కావున తండ్రి మార్గదర్శకునిగా కూడా అవుతారు. అందరూ వారిని - ఓ ముక్తిప్రదాత, ఓ మార్గదర్శకుడా, మీరు వచ్చి మాకు మార్గదర్శకునిగా అవ్వండి, మమ్మల్ని కూడా మీతోపాటు తీసుకువెళ్ళండి అని పిలుస్తారు. ఇప్పుడు మీరు సంగమములో నిల్చున్నారు. తండ్రి సత్యయుగ స్థాపనను చేస్తున్నారు. ఇప్పుడు ఇది కలియుగము, కోట్లాదిమంది మనుష్యులు ఉన్నారు. సత్యయుగంలో కేవలం కొద్దిమంది దేవీ-దేవతలే ఉండేవారు, కావున తప్పకుండా వినాశనం జరిగి ఉంటుంది. అది కూడా ఎదురుగా నిలబడి ఉంది. ఈ వినాశనం గురించే - విజ్ఞాన గర్వితులు తమ బుద్ధి నుండి ఎన్నో తెలివితేటలను వెలికి తీస్తూ ఉంటారు అని అంటూ ఉంటారు. వారు యాదవ సాంప్రదాయులు. హిస్టరీ మళ్ళీ పునరావృతమవ్వనున్నది. ఇప్పుడైతే సత్యయుగ చరిత్ర పునరావృతమవుతుంది.

మేము కొత్త ప్రపంచములో ఉన్నత పదవిని పొందేందుకు పురుషార్థం చేస్తున్నాము అని మీరు భావిస్తారు. పవిత్రముగా తప్పకుండా అవ్వాలి. ఈ పతిత ప్రపంచము యొక్క వినాశనం తప్పకుండా జరగాలి అని మీరు భావిస్తారు. మీ పిల్లలు మొదలైనవారు జీవించి ఉండరు. ఎవ్వరూ వారసులుగానూ అవ్వరు, అలాగే వివాహాలు మొదలైనవి చేసుకోరు. ఎంతో గడిచిపోయింది, ఇంకా కొద్దిగా మాత్రమే మిగిలి ఉంది. కొద్ది సమయమే ఉంది, దాని లెక్క కూడా ఉంది. ఇంతకుముందు ఇలా అనేవారు కాదు, ఇప్పుడు కొద్ది సమయమే ఉంది. మొదటివారెవరైతే శరీరాన్ని వదిలివెళ్ళారో, వారు నంబరువారు పురుషార్థానుసారంగా జన్మ తీసుకున్నారు. కొందరు ఇక్కడకు వచ్చి ఉంటారు కూడా. కొందరిని చూస్తే - వీరు ఇక్కడి నుండి వెళ్ళినవారే అని అనిపిస్తుంది. అటువంటివారికి జ్ఞానం లేకపోతే ఆనందం కలగదు. మేము ఇక్కడకు వస్తాము అని తమ తల్లిదండ్రులతో కూడా అంటారు. ఇవి సహజంగా అర్థం చేసుకునే విషయాలు. వినాశనం తప్పకుండా జరగవలసిందే. యుద్ధము యొక్క ఏర్పాట్లను కూడా చూస్తున్నారు. వీరిది సగం ఖర్చు అయితే ఈ యుద్ధ సామాగ్రికే అవుతుంది. ఏరోప్లేన్ లు మొదలైనవాటిని ఎలా తయారుచేస్తారంటే, ఇక ఇంట్లో కూర్చుని ఉండగానే మొత్తమంతా అంతమైపోతుంది అని అంటారు. ఇటువంటి వస్తువులను తయారుచేస్తూ ఉంటారు ఎందుకంటే హాస్పిటళ్ళు మొదలైనవైతే ఉండవు. డ్రామాలో ఇది కూడా తండ్రి నుండి సూచనలు లభించినట్లుగా ఉంటుంది. అది కూడా డ్రామాలో నిశ్చితమై ఉంది. రోగగ్రస్థులుగా అయ్యే విధంగా అవ్వకూడదు అని భావిస్తారు. అందరూ తప్పకుండా మరణించవలసిందే. రాముడూ వెళ్ళిపోయాడు, రావణుడూ వెళ్ళిపోయాడు... ఎవరైతే యోగంలో ఉంటూ ఆయుష్షు పెంచుకుంటూ ఉంటారో, వారిది తప్పకుండా పెరుగుతుంది. సంతోషంగా స్వ ఇచ్ఛతో శరీరాన్ని వదిలేస్తారు. ఉదాహరణకు బ్రహ్మజ్ఞానులు కూడా బ్రహ్మతత్వములోకి వెళ్ళేందుకు ఇలా సంతోషంగా శరీరాన్ని వదులుతారు అని చూపిస్తారు. కానీ బ్రహ్మతత్వములోకి అలా ఎవ్వరూ వెళ్ళరు, అలాగే పాపాలు కూడా అంతమవ్వవు. పునర్జన్మలను మళ్ళీ ఇక్కడే తీసుకుంటారు. పాపాలు అంతమయ్యేందుకు తండ్రి తెలియజేసే యుక్తి ఏమిటంటే - నన్నొక్కరినే స్మృతి చేయండి, ఇంకెవ్వరినీ స్మృతి చేయకండి. లక్ష్మీ-నారాయణులను కూడా స్మృతి చేయకూడదు. ఈ పురుషార్థం ద్వారానే మేము ఆ పదవిని పొందుతున్నామని మీకు తెలుసు. స్వర్గ స్థాపన జరుగుతోంది. మనం ఆ పదవిని పొందేందుకు నంబరువారు పురుషార్థానుసారంగా చదువుకుంటున్నాము. వారి వంశమేదైతే నడుస్తుందో, దానిని తండ్రి సంగమములో ఇప్పుడే స్థాపన చేసారు. మీరు భాషణ కూడా ఎలా చేయండంటే, దానితో ఇక ఏక్యురేట్ గా ఎవరి బుద్ధిలోనైనా కూర్చుండిపోవాలి. ఈ సమయంలో మనము ఈశ్వరీయ సాంప్రదాయులము మరియు ప్రజాపిత బ్రహ్మ ముఖవంశావళి సోదరీ-సోదరులము. ఆత్మలమైన మనమందరము పరస్పరం సోదరులము. బ్రహ్మకుమార-కుమారీల వివాహము జరగదు. ఏ విధంగా పడిపోతారు అనేది కూడా తండ్రి అర్థం చేయిస్తారు. కామాగ్ని కాల్చివేస్తుంది. కానీ ఒక్కసారి నేను పడిపోతే ఇక చేసుకున్న సంపాదన అంతా అంతమైపోతుంది అని భయము ఉంటుంది. కామము చేతిలో ఓడిపోతే పదభ్రష్టులు అయిపోతారు. సంపాదన ఎంత ఉన్నతమైనది! మనుష్యులు పదమాల కోట్లు సంపాదిస్తారు. కానీ కొద్ది సమయములో ఇదంతా అంతమవ్వనున్నదని వారికేమైనా తెలుసా. ఈ ప్రపంచం అంతమవ్వనున్నదని, మమ్మల్ని ఎవరో ప్రేరేపిస్తున్నారని, అందుకే మేము తయారుచేస్తూ ఉంటామని బాంబులు తయారుచేసేవారికి తెలుసు. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. జ్ఞానాన్ని లోలోపల అనగా విచార సాగర మంథనం చేయాలి. పరస్పరం జ్ఞానము యొక్క ఆత్మిక సంభాషణ చేసుకుని ఆ తర్వాత ఇతరులకు అర్థం చేయించాలి. సోమరితనాన్ని లేక బద్ధకాన్ని వదిలిపేయాలి.

2. దేహీ-అభిమానులుగా అయి ఎంతో ఉల్లాసంగా తండ్రిని స్మృతి చేయాలి. మేము గవ్వ నుండి వజ్రములా తయారయ్యేందుకు తండ్రికి వద్దకు వచ్చాము, మేము ఈశ్వరీయ సంతానము అని సదా ఇదే నషాలో ఉండాలి.

వరదానము:- జ్ఞాన సూర్యుడు, జ్ఞాన చంద్రునితో పాటు సహచరులుగా అయ్యి రాత్రిని పగలుగా తయారుచేసే ఆత్మిక జ్ఞాన సితార భవ

ఏ విధంగా ఆ సితారలు రాత్రిపూట ప్రత్యక్షమవుతాయో, అలా ఆత్మిక జ్ఞాన సితారలు, ప్రకాశిస్తున్న సితారలైన మీరు కూడా బ్రహ్మ యొక్క రాత్రిలో ప్రత్యక్షమవుతారు. ఆ సితారలు రాత్రిని పగలుగా తయారుచెయ్యవు కానీ మీరు జ్ఞాన సూర్యుడు, జ్ఞాన చంద్రునితో పాటు సహచరులుగా అయ్యి రాత్రిని పగలుగా తయారుచేస్తారు. అవి ఆకాశములోని సితారలు, మీరు భూమిపై ఉన్న సితారలు, అవి ప్రకృతి సత్తా, మీరు పరమాత్మ సితారలు. ఏ విధంగా ప్రకృతి యొక్క తారామండలములో అనేక రకాల సితారలు ప్రకాశిస్తూ కనిపిస్తుంటాయో, అలా మీరు పరమాత్ముని తారామండలములో ప్రకాశిస్తున్న ఆత్మిక సితారలు.

స్లోగన్:- సేవ యొక్క అవకాశము లభించటము అనగా ఆశీర్వాదాలతో ఒడిని నింపుకోవటము.